

# జాతీయ రైతు మహాసభ విజయవంతం

కన్‌సార్టియం ఆఫ్ ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్, న్యూఢిల్లీలో డిసెంబరు 2-3 తేదీలలో 6వ జాతీయ రైతు మహాసభను విజయవంతంగా నిర్వహించింది. ఈ మహాసభకు దేశంలోని 24 రాష్ట్రాలలోని 169 జిల్లాల నుంచి 1600 రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



**సభలో చర్చించిన ముఖ్యమైన అంశాలు:-**

- మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో వ్యవసాయ పనులను కూడా చేర్చటము.
- వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ కలిగి ఉండటము.
- రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే 60 సంవత్సరాలు దాటిన రైతులకు పెన్షన్ అందించటము.




- యం.యస్.స్వామినాధన్ గారి సూచనలను అమలు పరచటము.
- అన్ని వ్యవసాయ ఋణాలపై 4శాతం సింపుల్ వడ్డీని నిర్ణయించటము.
- నియమనిబంధనలు లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను ప్రోత్సహించటము.
- ఎరువులపై ఇచ్చే రాయితీని నేరుగా రైతులకు అందించటము.
- ప్రస్తుతము జరుగుతున్న సాగు నీటి ప్రాజెక్ట్‌లకు 1,00,000కోట్ల రూపాయలు కేటాయించటము.
- పాలు వాటి ఉత్పత్తి రేటుకంటే 50శాతం పెంచి ధరలను నిర్ణయించటము.
- అన్ని పంటలకు ఇన్సూరెన్సు తప్పని సరిచేయటము.
- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించటము, రసాయనిక ఎరువులకు అందించే ప్రోత్సాహకాలను నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించే రైతులకు కూడా అందించటము.
- పంట నష్టపోతే వడ్డీని ఎత్తివేయాలి. 2 పంటలు నష్టపోతే లోను ఎత్తివేయాలి.






- నూతన, వ్యవసాయ పరికరాలు చిన్నవి మరియు పెద్దవి గ్రామాలలోని పంచాయితీలకు, కో-ఆపరేటివ్స్‌కు, సెల్ఫ్ హెల్ప్‌గ్రూపులకు, రైతుక్లబ్‌లకు రాయితీ రేట్లపై అందచేసి వ్యవసాయ పనులు సక్రమంగా, సరైన సమయంలో జరిగేలా చూడటము.




- వ్యవసాయం దాని అనుబంధ మంత్రులుగా మరియు ఆయా డిపార్ట్‌మెంట్స్‌లో ఆయా చదువులు చదివిన వ్యక్తులను నియమించటము. ఉదాహరణకు వ్యవసాయం, వెటర్నరీ, మార్కెటింగ్, నీటిపారుదల, ఎలక్ట్రిసిటీ




మొదలగు శాఖల మంత్రులు మరియు ఆయాశాఖల ప్రధాన అధికారులు తప్పనిసరిగా ప్రొఫెషనల్స్ అయి ఉండాలి.

- గ్రామాలను దత్తత తీసుకునే సంస్థలను ప్రోత్సహించటము.




- వ్యవసాయ రంగంలో ప్రయివేట్ పెట్టుబడులు ప్రోత్సహించటానికి అవసరమైన ఇన్‌సెంటివ్స్, టాక్స్‌హాలిడేస్ మొదలగు వాటిని అమలుపరచాలి.
- వ్యవసాయ మరియు పశుపోషణ మొదలగు వాటికి సంబంధించిన చదువులు చదివేందుకు మెడిసిన్‌తో కలవకుండా వేరువేరుగా ఎంట్రన్స్ టెస్ట్‌లను నిర్వహించటము.
- స్కూలు స్థాయిలో వ్యవసాయాన్ని ఒక సబ్జెక్టుగా చేర్చటము.




- రిటైర్డ్ అయిన వ్యవసాయ శాస్త్రవేత్తలను, వ్యవసాయ దాని అనుబంధ రంగాల ఉద్యోగులను విస్తరణ సేవలలో వినియోగించుకోవటము.
- సోనామసూరి బియ్యం ఎక్స్‌పోర్టు చెయ్యటానికి సపరేట్ కోటా నిర్ణయించటము.

- బావులు, బోర్లు, చెరువులు రీచార్జ్ అవటానికి అవసరమైన చర్యలు తీసుకోవడము.
- గ్రామస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు నిల్వఉంచటానికి అవకాశాలు కల్పించి అక్కడ గ్రామీణ యువతీయువకుల కు ఉపాధి అవకాశాలు కల్పించాలి.




- రైతులకు స్మార్ట్‌కార్డులను ప్రవేశపెట్టటము.
- మార్కెట్ యార్డులను రైతుల మనేజ్‌మెంటుకు అప్పగించటము.
- 2010-2020 ని రైతుల దశాబ్దంగా డిక్లేర్ చేయాలి.
- వ్యవసాయ వ్యాపారాలకు ఇచ్చే ఋణాలను ప్రత్యక్షంగా రైతులకు ఇచ్చే ఋణాలలో కలపకూడదు.

పై వాటితో పాటు అనేక వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ విషయాలపై చర్చలను జరిపి ఈ మహాసభను విజయవంతంగా ముగించారు.

### మహాసభలో పాల్గొన్న ప్రముఖులు:

- డా॥ రఘువంశ ప్రసాద్ సింగ్ (ఎమ్.పి, మాజీ కేంద్రమంత్రి).
- శ్రీ శరద్‌జోషి (ఎమ్.పి)
- శ్రీ అజిత్‌సింగ్ (మాజీ కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి)
- శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్)
- శ్రీ నవ్యజ్యోత్ సింగ్ సిద్దూ (ఎమ్.పి)
- శ్రీ నామా నాగేశ్వరరావు (ఎమ్.పి)
- శ్రీ రాజయ్య (ఎమ్.పి)
- శ్రీ రామ్మోహనరావు (ఎమ్.పి)
- శ్రీ కె.నారాయణరావు (ఎమ్.పి)
- శ్రీ. పొన్నం ప్రభాకర్ (ఎమ్.పి)
- శ్రీ. గణేశ మూర్తి (ఎమ్.పి)
- శ్రీ. మలై చాని (ఎమ్.పి)
- శ్రీ. నటరాజన్ (ఎమ్.పి)
- శ్రీ. ఎమ్.వి.మైసూరారెడ్డి (ఎమ్.పి)
- శ్రీ. నందమూరి హరికృష్ణ (ఎమ్.పి)
- శ్రీ. భరత్‌సింగ్ (రాజస్థాన్ రాష్ట్ర మంత్రి)
- శ్రీ. వడ్డే సోభనాద్రీశ్వరరావు (మాజీ వ్యవసాయశాఖా మంత్రి)
- శ్రీ. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (మాజీ కేంద్రమంత్రి)
- శ్రీ. కె.ఎర్రంనాయుడు (మాజీ కేంద్రమంత్రి)
- శ్రీ. కటువ (ఐ.ఎ.ఎస్, ఛైర్మన్ ఎఫ్.ఎమ్.సి, భారతప్రభుత్వం)
- శ్రీ షణ్ముగం (ఎమ్.సి.ఎక్స్)
- శ్రీమతి అమితా సార్కర్ (డైరక్టర్ - అగ్రికల్చర్, సి.ఐ.ఐ)
- డా॥ ఎస్.ఎ.పాటిల్ (ఛైర్మన్ - అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్, కర్నాటక)
- ప్రొఫెసర్ హక్యూ (మాజీ ఛైర్మన్, సి.ఎ.సి.పి)
- శ్రీ. గణేశన్ (అడ్వైజర్ సిఫా)
- శ్రీ ఉల్హాస్ మేనన్ (సెక్రటరీ జనరల్, యు.పి.ఎ.ఎస్.ఐ)
- శ్రీ శిరీష్ భర్వాలే (మైకో డైరక్టర్)
- శ్రీ మనీష్ శర్మ (జైన్ ఇరిగేషన్)

### Foreign Dignitaries

- Mr. Eric Do Val Lacerda Sogocio, First Secretary Embassy of Brazil
- Mr. Hans Wolff, Councilor for Agriculture, Netherlands Embassy




- Mr. Sarin, Director World Bank
- Christian Goute, Agriterra, Nether lands.

మొదలగు ప్రముఖులందరూ ఈ మహాసభలో పాల్గొని 6వ జాతీయ రైతు మహాసభను విజయవంతం చేశారు.

దాసరి ఆళ్వారస్వామి